జగనన్న సురక్ష జనం పాలిట బృహత్తర కార్యక్రమమే : స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న ఓ మంచి ఆశయంతో ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష జనం పాలిట ఓ బృహత్తర కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం పొందూరు మండలం తాడివలస సచివాలయం పరిధిలో తాడివలస గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లడుతూ,సర్వీస్ చార్జీలు లేకుండా అందజేసే సేవలు కుల ధ్రువీకరణ పత్రం,నివాస ధ్రువీకరణ పత్రాలు,డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్,మరణ ధ్రువీకరణ పత్రం,భూ కొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు,ఆన్లైన్లో భూమి వివరాల నమోదులో మార్పులు చేర్పులు, వివాహ దృవీకరణ పత్రం (పట్టణ ప్రాంతాల్లో 90 రోజుల్లోగా, గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల్లో) ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్ అప్డేట్, కౌలు గుర్తింపు కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటా కు సంబంధించి కుటుంబ వివరాలు కొంతమంది సభ్యులు పేర్లు తొలగింపు, ఇవన్నీ అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని అర్హులైన ప్రజలు ఉచితంగా వినియోగించు కోవచ్చని తెలియ జేశారు. ఆముదాలవలస నియోజకవర్గంలో ఒక్కొక్క మండలానికి ఒక్కో జేసీస్ ఇంచార్జిలను పార్టీ నియమించిందన్నారు. మండలంలోని మండల, స్థానిక నాయకులు మరియు గృహసారధులను కలుపుకొని సచివాలయాల పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి అర్హత ఉండి లబ్ధి పొందని వారిని గుర్తించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు వినియో గించు కోవాలని, ఇంకా ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ది పొందుతారని చెప్పారు.అదే విధంగా ఇంకా ఏదైనా సమస్యలు ఉన్న జగనన్నకు చెబుదాం ప్రోగ్రాం ద్వారా మీ సమస్య వివరంగా తెలియజేయాలని కోరారు. వాలంటీర్ల పనితీరుపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలు సరికావన్నారు. వాలంటీర్లు అందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల కుటుం బాల దగ్గర తీసుకెళ్తుంటే జీర్ణించుకోలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు మంజూరైన సర్టిఫికెట్లకు సభాపతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిహరరావు, ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జడ్పిటిసి లోలుగు కాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, టౌన్ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడన సునీల్, స్థానిక నాయకురాలు మండల మహిళా అధ్యక్షురాలు తమ్మినేని కృష్ణకుమారి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ తమ్మినేని వాసు, పైడి పాలయ్య, లక్ష్మణరావు తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు నిల్ : మంత్రి సీదిరి

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రంలో టీడీపీ పరిపాలన వస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని, ప్రజలు గమనించి వైసీపీకి పట్టం కట్టాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలం చినంచల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శమని, అన్ని రాష్ట్రాలు నవ్యాంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అదుకుంటున్నారని అన్నారు. చినంచన, కేదారిపురం ప్రాంతాల్లో ఎయిడెడ్ పాఠశాలలు గతంలో ఉండేవి అవి ఈ నెలాఖరులోగా పున:ప్రారంభిస్తామని అన్నారు. కంబిరిగాం జంక్షన్ పెదంచల వరకు బి.టి రోడ్డు పాడైందని, రోడ్డు పున:నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తి అయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. రాజపురం పాఠశాలను నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేస్తామని అన్నారు. వీరరామచంద్రపురంలో వైసీపీ హయాంలో రోడ్డు వేయడం జరిగిందని అన్నారు. మహిళలకు రుణమాఫీ చెప్పిన చంద్రబాబు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వంలో జూలై 26వ తేదీన మహిళల ఖాతాలో నాలుగో విడత రుణమాఫీ జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జి.వేణుగోపాల్, సర్పంచ్ ప్రతినిధి కంచరాన భాస్కరరావు, ఎంపిడివో రమేష్నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య బోధనలో సామాజిక సేవ

విశాలాంధ్ర - ఎచ్చర్ల : ఉన్నత విద్యా బోధనలో సామాజిక సేవా కార్యక్రమాలు మిళితం కావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వి సి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. వర్సిటీలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి యూనిసెఫ్, బిసిడిఈ సంయుక్తంగా బుధవారం వర్సిటీ అనుబంధ కళాశాల బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ (బిసిడిఈ) సమన్వ యక ర్తలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపా ధ్యాయులు, కళాశాలలు, విద్యార్థి కేంద్రీకృతంగా నాణ్యమైన సేవా తత్పరతతో కూడిన విద్యను అందించాలన్నారు. సమాజ హిత కార్యక్రమాలతో సామా జిక బాధ్యత గల విద్యార్థులను తయారు చేయాలన్నారు. బిసిడిఈ సీఈవో కార్యదర్శి ఎం ఎల్ ఎస్ దేవకుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యలో సామాజిక సేవకు ప్రాధాన్యం ఇస్తే విద్యార్థులకు సమాజంపై, సమస్యలపై పూర్తి అవ గాహన ఏర్పడుతుందని చెప్పారు. దీంతో దేశానికి ఉత్తమమైన వనరులను అందించ గలమన్నారు. బీసీడీఈ కార్యక్రమం చత్తిస్గఢ్లో విజయవంతంగా నడుస్తు న్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ ఎ.రాజేంద్రప్రసాద్ శిక్షణ ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ అప్పారావు, వర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్, డాక్టర్ సిహెచ్ రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అనురాధ, సర్వ శిక్ష అభియాన్ ఏఎంఓ నళినీకాంత్, బిసిడి ఈ వర్సిటీ సమన్వయకర్త బి.అజయ్కుమార్, డాక్టర్ కె.తారక రామారావు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా, డెంగీ వ్యాధి నివారణపై అవగాహన

- ఫ్రైడే డ్రైడే సమర్థవంతంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - పోలాకి : జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం లో భాగంగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో డా. నల్లి రవికుమార్, మలేరియా వ్యాధి పరిశోధకులు, ఆరోగ్య విస్తరణాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలాకి వారిచే మలేరియా మరియు డెంగీ వ్యాధుల అవగాహన కార్య క్రమం జరిగింది. దీనిలో భాగంగా క్షేత్రస్థాయి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తల కు మలేరియా, డెంగీ వ్యాధి లక్షణాలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి సోదా హరణంగా వివరించారు. మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్నజీవి మానవునికి ఆడ ఎనాఫిలిస్ దోమ కరవడం ద్వారా వ్యాప్తి చెందుతుందని, వ్యాధి హాట్ స్టేజి, కోల్డ్ స్టేజి మరియు స్వేటింగ్ స్టేజి అనే 3 దశల్లో కనిపిస్తుందని ఈ వ్యాధి సకాలం లో చికిత్స తీసుకోకుంటే కిడ్నీ, హృదయం మెదడు తదితర అవయవలకు సంక్రమించి ప్రాణాపాయం సంభవించునని రవికుమార్ తెలిపారు. డెంగీ అనే ప్రాణాంతక వ్యాధి టైగర్ దోమలు పగల కరవటం ద్వారా సంక్రమిస్తుందని ఈ వ్యాధిలో రెండు కనుబొమ్మలు మధ్య ప్రాంతంలో నొప్పి, కనుగుడ్లు నొప్పి, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు కనిపిస్తాయని ప్లేట్ లెట్స్ సంఖ్య ఆకస్మాత్తుగా తగ్గడం జరుగుతుందని సకాలంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయం సంక్రమిస్తుందని తెలిపారు. దోమలు పెరగకుండా పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని మురికి నీటి కుంటలపై వేస్ట్ ఇంజిన్ ఆయిల్ జల్లి దోమలార్వాలకు శ్వాస అడకుండా చేయవచ్చునని భావులలో గంబుషియా, గప్పి వంటి చేపలు పెంచడం వలన దోమ లార్వా లను సంహరించ గలమని, పొడుగు చేతుల చొక్కా లు, పాంట్స్ ధరించాలని, దోమతెరలను వాడాలని, తలుపులు కిటికీలు స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. శుక్రవారం నాడు ఫ్రైడే ఫ్రైడే సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా మరియు దోమలు పెరిగే ఆవాసాలను గుర్తించి సమూలంగా నాశనం చేయడం ద్వారా ఈ వ్యాధులను అరికట్టవచ్చని డా. నల్లి రవికుమార్ ఈ సందర్భం గా తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఈశ్వరమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు శేఖర్ బాబు, లక్ష్మి ఆరోగ్య కార్యకర్తలు జయలక్ష్మి, రమాదేవి, కమల, రూప, ఝాన్సీ రామకృష్ణ, దమయంతి, పూర్ణ, సుగుణ కృష్ణవేణి, ఇతర ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిక్కోలులో విద్యావ్యాప్తికి శ్రీకారం

- దానేటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత
- రూ.20 లక్షలు రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు
- ప్రోత్సాహం అందించేందుకు కమిటీ నియామకం
- ప్రముఖ గైనికాలజిస్ట్ డాక్టర్ దానేటి శ్రీధర్ పిలుపు

విశాలాంధ్ర - అరసవల్లి : శ్రీకాకుళం జిల్లాలో విద్యావ్యాప్తికి, ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల ప్రోత్సాహానికి దానేటి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆర్థిక చేయూత నివ్వనున్నట్టు ప్రముఖ గైనికాలజిస్ట్ డాక్టర్ దానేటి శ్రీధర్ తెలిపారు. నగరంలోని సింహద్వారం సమీపంలో ఉన్న మెడికవర్ ఆసుపత్రిలో బుధవారం దానేటి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ దానేటి శ్రీధర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎందరో విద్యార్థులు దేశ, రాష్ట్ర నలుమూలల్లో జరుగుతున్న పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప జేస్తున్నారని అన్నారు. అలాగే ప్రతిభ కలిగిన ఆర్థిక ఇబ్బందులు కారణంగా వెనుకబడుతున్న మిగిలిన విద్యార్థులను కూడా అర్హతను బట్టి ఆర్థిక చేయూతను అందించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో దానేటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. 10వ తరగతి తత్సమాన పరీక్షలలో గాని, ఇంటర్, డిగ్రీ, పి.జి. ఇంజనీంగ్, మెడికల్, చార్టర్డ్ ఎకౌంటిన్స్ తదితర పరీక్షలకు చదువు తున్న విద్యార్థులకు ప్రతిభావంతులై ఉండి ఆర్థిక ఇబ్బందులు ఉంటే వారిని ప్రోత్సాహించడానికి డాక్టర్ దానేటి చారిటబుల్ ట్రస్ట్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ ఆర్థిక అవకాశాన్ని ఉపయోగించు కొని ఉన్నత చదువులు చదివి మన జిల్లాకు పేరు ప్రతిష్ఠలు తెస్తారని సుమారు 20 లక్షల రుపాయిలు రివార్డింగ్ ఫండ్తో ఈ మహా అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. కేవలం విద్యకు సంబంధించి ఈ ట్రస్టులో రూ.20 లక్షల రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అర్హత కలిగిన విద్యార్థులను గుర్తించేందుకు విద్యావేత్తలైన విశ్రాంత ప్రొఫెసర్ గుంట తులసీరావు, జామి భీమశంకర్, సుగుణాకర్, జయరాంలతో పాటు వివిధ కళాశాల ప్రిన్సిపాళ్లతో కూడిన తొమ్మిది మందితో కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిభ కలిగిన ఉన్నత విద్యకు అవకాశం లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఈ కమిటీని సంప్రదిస్తే ఆ విద్యార్థి అవసరాన్ని, అర్హతను బట్టి వారిని ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని వివరించారు.

21న మోటివేషనల్ ప్రోగ్రాం : ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపు ణులైన మహ్మద్ రఫీ, ఇటీవల జిల్లాకు చెందిన ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో జయహో పేరిట ఈ నెల 21న మోటివేషనల్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్టు డాక్టర్ దానేటి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు నుంచి మూడు వేల మంది విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్య క్రమంలో సిక్కోల్ ఎక్స్ లెన్స్ అవార్డులు కూడా దానేటి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇవ్వనున్నట్టు తెలిపారు. శ్రీకాకుళంలో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపి వారిని ప్రతిభావంతులను చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వివరించారు. కావున జిల్లాలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ దానేటి శ్రీధర్ పిలుపు నిచ్చారు. ఈ సమా వేశంలో ప్రముఖ విద్యావేత్త జామి భీమశంకర్, సుగుణాకర్, సన్ డిగ్రీ కళాశాల అధినేత జయరాం పాల్గొన్నారు.

భమిడిపాటి గౌరిశంకర్కు అభినందన

భాషా అధికార సంస్థ, మైసూర్ ప్రాజెక్ట్కు ఎంపిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మునసబు పేట, గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజిమెంట్ కళాశాల తెలుగు అధ్యాపకులు భమిడిపాటి గౌరిశంకర్ భాషా అధికార సంస్థ, మైసూర్ (సిల్) వారి ప్రాజెక్ట్కు ఎంపికయ్యారని, కళాశాల ప్రిన్సిపాల్ డా.. పుల ఖండం శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా ఆయన 'కళింగాంధ్ర దేవాలయాలు తెలుగు శాసనాలు 'అనే అంశం పైన పనిచేయవలసి ఉంటుందని, నివేదికను సి.ఐ.ఐ.ఎల్, మైసూర్ వారికి అందిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేత జి.వి. స్వామినాయుడు గౌరిశంకర్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ. ఏ.సి. సమన్వయకర్త డా. మార్తండ కృష్ణ, రాజకుమార్, కే.వి.వి.సత్యనారాయణ, అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర - మందస : మండలం పొత్తంగిసిరిపురం ఉన్నత పాఠశాలలో పని చేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులును బుధవారం ఘనంగా సన్మానించారు. బుధవారం ప్రధానోపాధ్యాయులు నగిరి తారకేశ్వర రావు అధ్యక్షతన పూర్వ ప్రధానో పాధ్యా యులు సి.విశ్వనాథం, ఆంగ్ల ఉపాధ్యాయులు కరుణా కర్ సుశాంత్ కుమార్ రౌలో, గణిత ఉపాధ్యా యులు జి.భీమారావు, ఉపా ధ్యాయులు ఇందిర, జయలలిత మరియు రికార్డు సహాయకులు కృష్ణప్రసాద్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అగ్గున సూర్యా రావు, పిఎంసి చైర్మన్ శివప్రసాద్ మహంతి, సురేష్ చంద్రపండాలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. రైతులకు రక్ష

విశాలాంధ్ర - వజ్రపు కొత్తూరు : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన రైతు భరోసా కేంద్రాల ద్వారా వరి రైతులు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్కుమార్ అన్నారు. మండలం నగరంపల్లిలో సర్పంచ్ దువ్వాడ పద్మవతి అధ్యక్షతన బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి రైతులకు టీడీపీ ప్రభుత్వం విత్తనాల కోసం మండల కార్యాలయం వద్ద క్యూలో ఎండలో ఉండేవారని, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం రైతుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అప్పలస్వామి, ఇవోఆర్డి తిరుమలరావు, ఎంపిటిసి బమ్మిడి మోహనరావు, రాజేశ్వరి సచివాలయం ఇన్చార్జీ వి.కరుణకర్ పాల్గొన్నారు.

మిత్రుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలో ఏజెంట్గా పని చేస్తున్న గొల్లకంచిలి గ్రామానికి చెందిన హరికృష్ణ కొన్నా ళ్లుగా తీవ్ర అనా రోగ్యంతో బాధ పడుతున్నాడు. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. ఈ పరిస్థితుల్లో సోంపేట బ్రాంచ్కు చెందిన అనేక మంది ఎల్ఐసి ఏజెంట్ మిత్రులు హరికృష్ణకు అండగా నిలిచారు. ఏజెంట్లు ఒక్కొక్కరు తమకు తోచిన సహాయాన్ని అందించి ఆ మొత్తం 10 వేల రూపాయల నగదు సహాయాన్ని బుధవారం హరికృష్ణ ఇంటికి తీసుకువెళ్లి అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ ఏజెంట్లు వసంతరావు, రామ్మూర్తి, వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నసురక్ష ద్వారా సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర - జలుమూరు : మండల పరిధిలోని అక్కురాడ సచివాలయంలో వైసీపీ సీఈఓ మెంబర్ ధర్మాన పద్మప్రియ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ క్రమంలో అర్హులైన వారందరికీ 11 రకాల సర్టిఫికెట్లను అందించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని, ఇంతవరకు పథకాలు అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పద్మప్రియ అన్నారు. పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- సోషల్ అసిస్టెంట్ సస్పెన్షన్కు కలెక్టర్ ఆదేశం
- పలాస ఎంఈఓ 2కు షోకాజ్ నోటీసు

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లఠ్కర్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గదికి వెళ్లి రికార్డులను పరిశీలించారు. ఆ సమయంలో పాఠశాలలో పని చేస్తున్న సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు పాడి రఘురాం కృష్ణ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ రికార్డులో సంతకం చేయడం గుర్తించి ఉపాధ్యా యుడు పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత చెప్పినా మీ పని తీరు మారదని అంటూ ఉపాధ్యాయుడుకు సస్పెండ్ చేయాలని పలాస ఆర్డీవో టి సీతా రామ మూర్తికు ఆదేశించారు. పలాస మండలం లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరుచుగా రికార్డులు పర్య వేక్షించాల్సిన పలాస ఎంఈవో - 2 సత్యం ను మందలించారు. విధుల్లో అలసత్వం వహించిన ఎంఈవో సత్యం కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆర్డీవో ను ఆదేశించారు. ఆయనతో పాటు పలాస మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్, పలాస తహశీల్దార్ మధుసూదన్ ఉన్నారు.

ప్రజల సంక్షేమమే జగన్ ధ్యేయం

వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ధ్యేయమని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం మండలంలోని సత్యవరం గ్రామంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్ ఆధ్వర్యంలో సుమారు రూ.21 లక్షలతో నిర్మంచిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20 లక్షలతో నిర్మాణం చేసిన హెల్త్ క్లినిక్ సెంటర్ను కృష్ణదాస్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం దూకుల పాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కృష్ణదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించటంలో మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా లబ్ధి దారులకు అర్హతే ప్రమాణంగా అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి, జగన్మోహన్రెడ్డిదే నని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి రూ.1 లక్ష నుండి రూ.5 లక్షల వరకూ పథకాల వలన లబ్ధి చేకూరు తోందని, గతంలో టిడిపి ప్రభుత్వం ఇలాంటి పథకాలకు ఎందుకు అందించలేకపోయిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైసిపి ప్రతినిధులు, పంగ బావాజీనాయుడు, చింతు రామారావు, చీపురు కృష్ణమూర్తి, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, కెసిహెచ్.బి.గుప్తా, సతివాడ రామినాయుడు, బగ్గు రమణయ్య, కనపల శేఖర్రావు. ముద్దాడ అప్పలనాయుడు, అవ్వ రవీంద్రరెడ్డి, నేతింటి రాజేశ్వరరావు, దుల్ల వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు అందించడమే 'జగనన్న సురక్ష' లక్ష్యం

విశాలాంధ్ర - పాతపట్నం : ప్రజల చెంతకుసంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. పాతపట్నం-1 గ్రామ సచివాలయ పరిధిలోని జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ అర్హులై ఉండి కూడా కొన్ని సాంకేతిక సమస్యల వలన సంక్షేమ పథకాలు పొందటంలో లబ్ధిదారులు విఫలమౌతున్నారని, అటువంటి వారు జగనన్న సురక్షలో దరఖాస్తు చేస్తే సత్వర పరిష్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొర సావిత్రమ్మ, వైస్ ఎంపిపి ఏస్. ప్రదీప్, ఎంపిడిఓ జయంత్ ప్రసాద్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం కరుణాకర్ పంచాయతీ ఈఓ కుర్మారావు, గోకవలస రాము మధ్య వరదరాజులు, వైసీపీ సీనియర్ నాయకులు బచ్చు నారాయణమూర్తి, జగన్ ఏనుగుతల సూర్యం, ఏజిపి జి.సూర్యం, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శత శాతం అర్హులను గుర్తించేందుకే 'జగనన్న సురక్ష'

జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్

విశాలంగా - కవిటి : ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజాహిత కార్య క్రమాలను రూపొందిస్తుందని జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయసాయిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం, డిజి. పుట్టుగ, మాణిక్యపురం సచివాల యం ల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమ డిజి పుట్టగలో స్థానిక సర్పంచ్ కిరణ్ కుమారి జయప్రకాష్ అధ్యక్షతన, మాణిక్యపురంలో స్థానిక సర్పంచ్ లలితా దేవరాజ్ సాహు అధ్యక్షతన నిర్వహించారు. మాణిక్యపురంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్య క్రమానికి విజయ సాయిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లడుతూ, సర్వీస్ చార్జీలు లేకుండా అందజేసే సేవలు కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రాలు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ పత్రం,భూ కొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు,ఆన్లైన్లో భూమి వివరాల నమోదులో మార్పులు చేర్పులు,వివాహ దృవీకరణ పత్రం (పట్టణ ప్రాంతాల్లో 90 రోజుల్లోగా, గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల్లో)ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్,ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్ అప్డేట్, కౌలు గుర్తింపు కార్డులు,కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటా కు సంబంధించి కుటుంబ వివరాలు కొంతమంది సభ్యులు పేర్లు తొలగింపు, ఇవన్నీ అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని అర్హులైన ప్రజలు ఉచితంగా వినియోగించు కోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ పిఏసిఎస్ అధ్యక్షుడు దేవరాజ్ సాహు, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, తాసిల్దార్ పి శేఖర్,ఉప తాసిల్దార్ పి రామచంద్ర రావు, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, ఎంపీటీసీ సభ్యులు సత్యవతి సాహు, పూర్ణ చంద్రుడు, పీఎం తిలక్, బద్రి ప్రకాష్,బృందావన్ దోలై, మండల విద్యాశాఖ అధికారి ధనంజయ మజ్జి, వైఎస్ఆర్ సీపీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, గ్రామ వాలంటీర్లు, కో ఆప్షన్ సభ్యులు, పలు పంచాయతీలు సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ ప్రవేటీకరణపై గళమెత్తిన నిరసన

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతికేంద్రాలలో పెట్టుబడులు లో ప్రవేటీకరణకు వ్యతిరేఖంగా పిఎసిఎస్ ఉద్యోగులు గలమెత్తి గర్జించారు. మండలకేంద్రంలో డీసీసీబీ బ్యాంకు వద్దభారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రేటీకరణను వ్యతిరేకిస్తూ హెూరెత్తిన నినాదాలు చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేయడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. ప్యాక్స్ ఉద్యోగు లు రాజధాని అమరావతిలో చేపడుతున్న పోరాటానికి మద్దతుగా నిరసనకార్యక్రమం చేపట్టామని పిఎసిఎస్ సీఈవో పాపినాయుడు తెలిపారు. పదవీ విరమణ వయస్సు 62 ఏళ్ళకు పెంచాలని,2019 పేరివిజన్ చేయాలని నినాదాలు చేస్తారు. వీరి నిరసన కార్యక్ర మానికి డీసీసీబీ ఉద్యోగులు సంపూర్ణ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీసీబీ మేనేజర్ కిషోర్. సిబ్బంది, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువుల పంపిణీకి ప్రభుత్వం చర్యలు

ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రజా పంపిణీ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పార దర్శకంగా వ్యవహరిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ప్రజలు వాడే నిత్య వసర సరుకులు ధరలు మార్కెట్లో పెరిగే క్రమంలో, అటువంటి వస్తువులను ప్రభు త్వమే సబ్సిడీతో ప్రజలకు అందించేందుకు ముందుకొస్తుందని ఆయన తెలిపారు. బుధవారం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని రైతు బజార్ కేంద్రంలో ప్రభుత్వ రాయితీతో కూడిన సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, మార్కెట్లో లభించే ప్రతి నిత్యవసర వస్తువును సామాన్యుడు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడు తుందన్నారు.కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వస్తు ఉత్పత్తి తగ్గినప్పుడు, డిమాండ్ క్రమంగా పెరుగు తుందన్నారు. దీనివలన సామాన్యులకు అందుబాటులో లేని విధంగా ధరలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఇటు వంటి సమయంలో అటువంటి నిత్యవసర సరుకులను ప్రభుత్వమే కొనుగోలు చేసి, మార్కెట్ ధరలకు అనుగుణంగా సబ్సిడీతో కూడిన రేటుతో అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాలనలో ఇది, సహజ సిద్ధ చర్యలు అయినప్పటికీ దేశంలో ఏ ప్రభుత్వం కూడా ఇట్లాంటి మంచి పనులకు ముందడుగు వేయడం జరగలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానవత్వం నింపుకున్న మంచి మనిషి అన్నారు. ఈ కార్య క్రమంలో డి ఎస్ ఓ, తాహసిల్దార్ గణపతి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, సచివాలయాల కోఆర్డినేటర్ అల్లం శెట్టి ఉమా మహేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్యాం ప్రసాద్, దుంపల శ్యామలరావు, మామిడి ప్రభాకర్ రావు, శిల్ల మల్లేశ్వరరావు, తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొన్న వీధికి త్రాగునీటి సమస్య పరిష్కారం



విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పంచాయతీ కొన్న వీధిలో త్రాగునీటి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని సంతబొమ్మాళి పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ తెలిపారు. గత పది రోజుల నుంచి కొన్నవీధి లో మంచినీటి కుళాయిలు ద్వారా నీరు సరఫరా కాకపోవడంతో, పైపులు పని చేయకపోవడంతో స్థానిక ప్రజలు వచ్చి సమస్యలు తెలియజేసారని ఆమె తెలిపారు. సమస్య తెలియజేసిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి మంచినీటి కుళాయిలు మరమ్మతులు చేయించి, ఇంటింటికి మంచినీటి సదుపాయం కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆమెతో పాటు వైకాపా నాయకులు డాక్టర్ కళింగపట్నం అప్పారావు ఉన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఇచ్చాపురం
ఓ.ఎస్.నెం: 08/2023
పూడి జగదీశ్వర రావు — వాది
మరియు
శంక బాబూరావు — ప్రతివాది
టు :
శంక బాబూరావు అప్పారావు, వయస్సు సుమారు 44 సం॥లు, వృత్తి-వ్యాపారం, డోర్ నెం : 2-45, కత్తివరం గ్రామం, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్
మీరు వాది వద్ద అప్పుగా తీసుకున్న సొమ్ము రూ॥ 2,00,000/- అసలు, కేసు దాఖలు నాటికి వడ్డీ రూ॥ 1,08,100/-లతో మొత్తం బకాయి పడిన సొమ్ము రూ॥ 3,08,100/-లు వసూలు కోరుతు పై నెంబరు కేసును దాఖలు చేసియున్నారు. అందుపై మీ ఆక్షేపణలు తెలుపు నిమిత్తం పలుమార్లు మీకు కోర్టు వారు అవకాశం కల్పించి పంపబడిన సదరు నోటీసులు వాపసు అయినందున, తే.07.08. 2023ది నాటికి మీ ఆక్షేపణలు తెలుపు కునే అవకాశం కల్పిస్తూ కోర్టు వారి ఉత్తర్వులు జారీ అయినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయడమైనది. కావున ఇందు నోటీసు మూలంగా మీకు తెలియ జేయునది ఏమనగా తే.07.08.2023దిన ఉదయం 10-30 గంటల సరికి గొ॥ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు ఖుద్దున గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీ వాదనలు దాఖలు పర్చుకోవచ్చు. లేని యెడల మీ పరోక్షమన కేసు తీర్మానించబడును.
బై అర్డరు
ఇచ్చాపురం
తే. 19.07.2023ది
సం/-
వి.సి పట్నాయిక్
ఏ. భైరాగి రెడ్డి
వాది తరపు న్యాయవాదులు
సోంపేట / ఇచ్చాపురం

ఇంటి పేరు మార్పు
నేను ఇలపండ సూర్య ప్రభ, భర్త సూర్యనారాయణ, డోర్ నెం. 14-1-20, మానుకోండ వారి వీధి, మెట్టక్కివలస, ఆముదాలవలస మునిసిపాలిటీ, శ్రీకాకుళం జిల్లా, పిన్- 532185, ఆంధ్ర ప్రదేశ్ వాసిని అగు నేను నా పేరును ఎన్ని సూర్య ప్రభ (పాత పేరు) పేరు నుండి ఇలపండ సూర్య ప్రభ (కొత్త పేరు)గా మార్చు కున్నాను. కావున అన్ని ఆచరణాత్మక ప్రయోజనాల కోసం ఇలపండ సూర్య ప్రభ గా తెలుసుకొని నన్ను పిలుస్తారు.

జీడి పిక్కల మద్దతు ధరపై చర్చలు అసంపూర్తి : మంత్రి డా.సీదిరి, కలెక్టర్ ఆధ్వర్యంలో చర్చలు

విశాలాంధ్ర-పలాస : అలుగాలం కష్టించి జీడి రైతులు పండించిన జీడి పిక్కలకు మద్దతు ధర కోసం ఉద్దాన ప్రాంతం రైతులు పోరాట ఫలితం సాకారమయ్యే దిశగా పయనిస్తోంది. 80కేజీల జీడి పిక్కల బస్తాకు 16వేల రూపాయలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతాంగం పోరాటం చేస్తోంది. అనేక దశలో పోరాటాలు ఉధృత్తం చేస్తున్నా తరుణంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ నేపథ్యంలో బుధవారం పలాస తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉద్దానం జీడి రైతుల సంఘం నాయకులు, జీడి వ్యాపారుల సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. జీడి పంటనే ఆధారంగా చేసుకొని బ్రతుకున్న జీడి రైతులు పంట చేతికి వచ్చే సమయానికి గతేడాది బస్తా 14వేల రూపాయలు ఉండగా ఈ ఏడాది 7వేల రూపాయలకు దిగజారిపోవడాన్ని జీర్ణించుకోలేకపోయారు. దీంతో జీడి రైతు సంఘాల ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా వివిధ స్థాయిల్లో వివిధ రూపాల్లో తమ పోరాటాలు నిరసనలు తెలియజేస్తూ మద్దతు ధరపై ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై జిల్లాలో ఉన్న మంత్రుల మౌనమేమిటని ప్రశ్నించారు. నెల రోజుల క్రితం జె.డి, రైతులు, వ్యాపారులతో మంత్రి సీదిరి అప్పలరాజు తన కార్యాలయంలో చర్చలు జరిపినప్పటికీ చర్చలు సఫలం కాలేదు. అందులో భాగంగానే మంగళవారం పలాస సంత మైదానంలో జీపు జాతర ధర్నా సమావేశం చేపట్టడంతో కలెక్టర్, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దిగి వచ్చి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జీడి రైతులు, జీడి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా కలెక్టర్ శ్రీకేషర్ బాలాజీ లత్కర్ మాట్లాడుతూ గత కొద్ది రోజులు నుంచి జీడి రైతుల సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని, అదే విధంగా వారు చేపడుతున్న పోరాటాలు పరిశీలిస్తున్నామని, ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు. ఆర్బికెల ద్వారా జీడి పిక్కలు కొనుగోలు చేసి వారికి సరైన మద్దతు ధర కల్పించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో పాటు తాను ఆలోచిస్తున్నానని అన్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ గతంలో తాను రైతులతో, వ్యాపారులతో చర్చలు జరపడం జరిగిందని, వ్యాపారులు ఆలోచించి చెబుతామని వెళ్లి మళ్లీ రాలేదని, ఆ దిశలో జీడిపప్పు ధర తగ్గడంతో పరిశ్రమల బంద్ పాటించారని, దానికి బంద్‌కు ఎటువంటి సంబంధం లేదని, పరిశ్రమలంటే ఎంతో ఇష్టమని ఎంతో మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. అదే విధంగా ఏడాది పొడుగు కష్టపడిన రైతాంగానికి నష్టం కలగకుండా చేయాలనే మంచి ఆలోచన చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఈ క్రాప్ చేయించుకునే వెంటనే ఆ ధాన్యాన్ని ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, అదే పద్ధతిని ఇక్కడ కూడా అవలంభించాలని ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఇక్కడ ఏడాదికి ఎంత జీడిపంట వస్తుంది.. లెక్కలు వేసుకొని ఎన్ని పరిశ్రమలున్నాయో లెక్క వేసి ఒక్కొక్క పరిశ్రమకి కొన్ని బస్తాల ద్వారా నేరుగా రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసుకునే విధానం తీసుకొస్తామన్నారు. అంతేకాకుండా మన ఉద్దానం జీడిపిక్క నాణ్యవంతమైందని, అందువలన ముందుగా స్థానిక జీడిపిక్కలను మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేయాలని, తరువాత ఇతర దేశాల నుంచి పిక్కలు దిగుమతులు చేసుకోవాలని అన్నారు. దీనిపై జీడి రైతుసంఘం జిల్లా కన్వీనరు అజయ్‌కుమార్, దాసరి శ్రీరాములు, కుత్తుమ వినోద్‌కుమార్‌లు మాట్లాడుతూ గతంలో దిగుమతికి 5శాతం జీఎస్‌టి ఉండగా మోడి వచ్చిన తరువాత 2.5 శాతానికి తగ్గించడం వలన ఎక్కువుగా విదేశాల పిక్కలు దిగుమతులు అవుతున్నాయని, ఆ పిక్కలు మనంత నాణ్యత కాకపోవడంతో తక్కువ ధరకు విక్రయిస్తున్నారని, వాటినే వ్యాపారులు కొనుగోలు చేసి అదే రేటుకు ఇవ్వమని అనవడం సమంజసం కాదని అన్నారు. గతంలో ఎటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రభుత్వం 8వేలు మద్దతు ధర ప్రకటించి అదనంగా వెయ్యి రూపాయలు అందిస్తామని ప్రకటించిందని, అది అమలకు నోచుకోలేదని అన్నారు. ఇలా ప్రతిసారి రైతులకు ప్రభుత్వం మోసం చేస్తుందని, ఈ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు అయినా మద్దతు ధర ప్రకటించలేదని అందుకే ప్రతీ ఏడాది ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జీడి వ్యాపారులు మల్లా సురేష్, మల్లా భాస్కరరావు, పట్నాన రవికాంత్, తూముల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ జీడి పిక్కలను ఎక్కువ రేటుకు కొనుగోలు చేసి తక్కువ రేటుకు పప్పును ఎలా అమ్మగలమని, గతంలో కూడా కేరళలో తక్కువ రేటులో ఉన్నా మధ్యలో ఎక్కువ రేటు ఇచ్చి పిక్కలను కొనుగోలు చేసిన సంఘటనలున్నాయని, తమ బాధలు తమకున్నాయని, పక్కనే ఉన్న ఒరిస్సా రాష్ట్రంలో కూలీ ధరలు తక్కువుగా ఉన్నప్పటికీ ఇక్కడ ఎక్కువగా ఉన్నాయని, అయినప్పటికీ పలాస బ్రాండ్ వినిపించాలనే ధ్యేయంతో పరిశ్రమలు నడిపిస్తున్నామని, ఆర్బికేల ద్వారా 2వేల బస్తాలు కొనుగోలు చేయాలని ఆదేశిస్తే అలా చేయలేమని, చాలా వరకు చిన్న పరిశ్రమలే ఉన్నాయని, అటువంటి పరిశ్రమలకు రైతులు ముందుగా పిక్కలిచ్చి ఆదుకునే సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. మా పరిస్థితులు కూడా రైతులు అర్థం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అదుకుంటుందని, అన్ని రకాల పనిముట్లుతో పాటు రుణాలు అందిస్తున్నామని, గత ప్రభుత్వం కన్నా మెరుగైన సహాయ సహకారాలు అందిస్తున్నామని, అదే విధంగా పరిశ్రమదారులకు కూడా అభివృద్ధి చెందేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారానికి ముందుగా ఆర్బికేల ద్వారా జీడిపిక్కలను విక్రయించడం రైతుల పని అయితే కొనుగోలు చేయడం వ్యాపారుల పని అని, మంత్రి డాక్టర్ సీదిరి చేసిన నిర్ణయం ప్రకారం 80కేజీల జీడిపిక్కల బస్తా 9వేల రూపాయలుకు కొనుగోలు చేయాలని, ఇదే వేదికను ప్రభుత్వం సైతం పంపించడం జరుగుతుందని, రైతు లేకపోతే మనం ఉండే పరిస్థితులు లేవని, అదే మానసదృక్పదంతో రైతులకు తమ వంతు సహాయం చేశామనే ఉద్దేశంతో వ్యాపారులంతా 9వేల రూపాయలు మద్దతు ధరకు అంగీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో సీతారామ్మూర్తి, తహశీల్దార్ ఎల్.మధుసూధనరావు, జీడివ్యాపారులు, జీడి రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలంపలాసపురంపంచాయతీలో సర్పంచ్ తడక జోగారావు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. గ్రామ వీధుల్లోను, పాఠశాలల ఆవరణలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద, అంగన్వాడీ కేంద్రంవద్ద చెరువులు పరిసరాల్లోను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిరోజు ఉదయం ఈ సమస్యపై దృష్టి సారించి చెత్తా చెదరాలను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రత్యేకంగా వీధుల్లో తిరిగే చెత్త సేకరణ వాహనంలో చెత్తాచెదరాలు వేయాలని కోరుతున్నారు. గ్రామంలో గల కొత్తచెరువులో పేరుకుపోయిన చెత్తా చెదరాలను ఉపాధిహామీ వేతనదారుల ద్వారా బుధవారం ప్రత్యేకంగా తొలగించారు. వ్యాధులు ప్రబలడానికి చెత్తాచెదరాలు ప్రధాన కారణమని ఈ విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించి పలాసపురం పంచాయతీని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉండేందుకు అందరూసహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : జీవితంలో ముఖ్యమైనది ఆరోగ్యం. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి చురుగ్గా, సంతోషం గాఉంటారు. మహిళల ఆరోగ్యం లో పౌష్టిక ఆహారం ప్రాముఖ్యత అనే అంశం పైన అవగాహనా సదస్సు ను స్థానిక మహిళా కళాశాలలో రోటరీ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షురాలు డాక్టర్ యార్లగడ్డ గీతాశ్రీకాంత్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అస్సోసియేషన్ మహిళ విభాగం అధ్యక్షురాలు డా. శ్రీదేవి మాట్లాడుతూ నేటి ఫాస్ట్ లైఫ్‌లో ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పౌష్టిక ఆహారం మరియు వక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం అని అన్నారు. స్త్రీ వైద్య నిపుణులు డా . హర్షవల్లి మాలాడుతూ హెల్దీ లైఫ్‌స్టైల్ పాటించాలంటే మహిళలు కొన్నింటికీ దూరంగా ఉండాలని అవేంటేంటే.. ఉప్పు, పంచదారల, ప్యాకేజ్డ్ ఫుడ్, డ్రింక్స్, జంక్ ఫుడ్స్‌కి దూరంగా ఉండాలని సూచించారు. డా. శిరీష మాట్లాడుతూ పౌష్టిక ఆహార లోపం వల్ల యుక్తవయస్సు నుంచే ఊబకాయం, మొటిమలు, పీసీఓడి, హార్మోన్ల సమస్యలు ఎదురవుతాయి. కార్బో హైడ్రేట్స్, ప్రోటీన్స్, నీరు, విటమిన్స్, మినరల్స్ ఇలాంటి పోషకాలన్నీ ఆరోగ్యానికి ఎంత అవసరమో తెలుసుకుని అవే తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డా.సూర్యచంద్ర రావు, యువ టూరిజం కోఆర్డినేటర్ వరలక్ష్మి, డీటీఓ నారాయణరావు, జెసిఐ దూసి సంతోష్, శంకర్ నారాయణ, కృష్ణ రావు, బరాటం శ్రీనివాస్, మురళి మోహన్, బ్రహ్మాజీ పద్మావతి, ఆదిలక్ష్మి, శాంతి, జోగి నాయుడు అధ్యాపక సిబ్బంది మరియు వంద మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏలను వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలి

విశాలాంధ్ర - సంతబమ్మాళి : ప్రస్తుతం వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారిని వీఆర్వోలుగా ప్రమోషన్ కల్పించాలని సంతబొమ్మాళి తహసిల్దార్ జి. చలమయ్యకు వీఆర్ఏల సంఘం ప్రతినిధులు దేవాది అప్పారావు, దొంక అప్పారావు, డి.రమేష్, కె.శ్యామలరావులు బుధవారం వినతిపత్రం సమ ర్పించారు. అలాగే పే స్కెలును వర్తింప జేయాలని ఆధారఖాస్తులో పేర్కొన్నారు. రాష్ట్ర విఆర్ఏల సంఘం పిలుపు మేరకు ఈనెల 20,21 తేదీలలో ధర్నా చేసేందుకు సంఘం నిర్ణయించిందని వీఆర్ఏల సంఘం నాయకులు తెలిపారు. ధర్నా చేసే ముందు తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని వీఆర్ఏల సంఘం ప్రతినిధులు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే కలమట పారాపురం కల్వర్ట్ పరిశీలన

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం ఆలికాం. బత్తిలి ఆర్ అండ్ బి రోడ్ పారాపురం మలుపులో నున్న కల్వర్ట్‌ను ఆ శాఖ అధికారులు మూసి వేసిన ఫలితంగా వర్షం నీరు వరదగా మారి రోడ్‌పై పారుతుందని తెలుగుదేశం నాయకులు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి అబ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన తన అనుచరులతో కలిసి పరిశీలించారు. ఈ కల్వర్ట్ పైన వంశధార మినీ రిజర్వాయర్ వుంది, ఈ రోడ్ పై ఉన్న పురాతన కల్వర్ట్ పాడై పోవడంతో దాన్ని పడగొట్టారు. మూడేళ్లు అయింది కొత్త కల్వర్ట్ నిర్మాణం చెయ్యలేదు పక్క డై వర్షన్ రోడ్ ఇచ్చారు. అప్పటి నుంచి కల్వర్ట్‌ను పూర్తిగా అధికారమూసి వేశారు. దీంతో వర్షం నీరు. పైనున్న రిజర్వాయర్ ఉటనీరు కలిసి రోడ్ పై పారుతుందని మాజీ ఎమ్మెల్యే కలమట వేంకట రమణమూర్తి విమర్శించారు. ఈ సమస్యకు పరిష్కరం మూసివేసిన పాత కల్వర్ట్‌ను పునరుద్దరుంచి ఆస్థానంలో కొత్త గా పక్కాగా కల్వర్ట్ నిర్మించాలి అని ఆర్‌అండ్‌బి అధికారులును మాజీ ఎమ్మెల్యే కలమట డిమాండ్ చేశారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాగర్, ఆ పార్టీ స్థానిక నాయకులు కోటీశ్వరరావు, కుంచాల ప్రసాద్ ఉన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : వైసీపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల కళ్ళల్లో ఆనందం నింపుతుందని రాష్ట్ర పశు సంవర్థక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం పెద్ద బడాంలో సర్పంచ్ పీత మోహనరావు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందు తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకం అందుకోడానికి అర్హత ప్రామాణికం అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పథకాన్ని అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారు అన్నారు. ప్రభుత్వ సంక్షేమం ద్వారా ప్రజలను ఆర్థిక పరిపుష్టి కలిగిస్తున్నారు అన్నారు. చంద్రబాబు పాలనలో ఇంతటి అభివృద్ధి కానీ ఇంతటి సంక్షేమాన్ని కానీ అందించారా అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీలు ద్వారా రాష్ట్ర సంపదను లూటీ చేసారు అన్నారు. జన్మభూమి కమిటీల చేయి తడపనిదే ఏ సంక్షేమ పథకమూ ప్రజలకు అందేది కాదన్నారు. జగన్ పాలన పూర్తి పార దర్శకంగా లబ్ధిదారునికే చేరే విధంగా రూపకల్పన చేసారు అన్నారు. సచివాలయం పరిధిలో పని చేస్తున్న వాలంటీర్లు సేవా దృక్పథంతో తక్కువ గౌరవ వేతనానికి తమ పరిధిలోని కుటుంబానికి సేవలు అందిస్తుంటే చంద్రబాబు దత్తపుత్రుడు వాలంటీర్లు పై అవాకులు చవాకులు పేలడం దురదృష్టకరం అన్నారు. ఇమత కంటే ఎక్కువ సంక్షేమం అందిస్తామని చెబుతున్న చంద్రబాబు తను 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అధికారం కోసం ఎంతటి నీచానికైనా దిగజారే వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో జాగ్రత్త వహించి జగన్ ని మళ్లీ గెలిపిస్తే సంక్షేమ పథకాలు అన్నీ కొనసాగిస్తారని, ప్రజల గ్రహపాటు కి చంద్రబాబు అధికారం లోకి వస్తే సంక్షేమానికి మంగళం పాడేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక సంఘం మాజీ చైర్మన్ హనుమంతు వెంకటరావుదొర, తహసీల్దార్ బి. అప్పలస్వామి, ఎంపీడీఓ సిహెచ్. ఈశ్వరమ్మ, ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, వైసీపీ అధ్యక్షుడు పి. గురయ్యానాయుడు, మాజీ సర్పంచ్ కొర్రాయి గిరి, మాజీ ఎంపీటీసి ఇరోతు హేమంత రాజు, కొర్రాయి గోపి, వైస్ ఎంపీపీ ప్రతినిధి తమ్మినాన శాంతారావు, కోఅప్షన్ మరడ భాస్కరరెడ్డి, ఎంపీటీసి కామేశ్వరరావు, బగాది హరికృష్ణ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాలలో యువక్లబ్ ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జిల్లాలో పర్యాటక ప్రదేశాలకు బహుళ ప్రచారాన్ని కల్పించి తద్వారా పర్యాటక ప్రదేశాన్ని తీసుకొచ్చేందుకు, పిల్లలు యొక్క నైపుణ్యం, పరిశుభ్రత, వివిధ కార్యక్రమాలు చేయుటకు యువ పర్యాటక క్లబ్ లు దోహదపడతాయని జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో యువక్లబ్ ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, పర్యాటకశాఖ కమిషనర్ ఆదేశాలననుసరించి ఈ యువ క్లబ్బులను ప్రారంభించడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరు మన పండగలు, జాతరలు, కళారుపాల పై ప్రస్తుతం యువతకు, భావితరాల వారికి తెలియజేయాలంటే నేటి యువత వాటిపై డాక్యూమెంట్ తీసి అవగాహన పెంపొందించు కోవాలన్నారు. యువ క్లబ్బుల వలన విద్యార్థులకు నైపుణ్యం పెంపొందు తుందన్నారు. యువ క్లబ్ ల ఆవశ్యకత వివరించారు. జిల్లాలో ఉన్న పలు పర్యాటక ప్రాంతాల ప్రముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రాధానోపాధ్యాయులు వాగ్దేవి, సహాయ పర్యాటక అధికారి డి. రమేష్, వసంత, విధార్థినిలు, ఉధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని ఆశీర్వదించండి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పరిపాలనలో కొత్తదనంతో ప్రజా సంక్షేమానికి కటుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిగా చేస్తేనే రాష్ట్ర భవిష్యత్, పథకాలు పొందే వారి భవిష్యత్ బాగుంటుందని జెడ్పీ ఛెయిర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కేశుపురం సర్పంచ్ గుజ్జు డిల్లీరావు ఆధ్వ ర్యంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర రావు, ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, ఏ.ఎం.సి చైర్మన్ ఎన్. బాబూరావు తదితరులతో కలిసి పాల్గొన్న జెడ్పీ ఛెయిర్‌పర్సన్ ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలు ముఖ్యమంత్రి పనితీరు గూర్చి వివరిస్తూ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేసారు. అందరిలో ఆనందం నింపడం కోసం పరితపిస్తున్న నాయకునికి అండగా నిలిచి కృతజ్ఞతలు తెలుపుకోవాలని, ఏ ఒక్కరికీ పట్ల వివక్ష లేకుండా అర్హతల మేరకు సంక్షేమ పథకాలు అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ ఛెయిర్ పర్సన్ సల్ల సుగుణ, దేవరాజ్, వైస్ ఎమ్పీపి దున్న గురుమూర్తి, మసుపత్రి చక్రవరి, కారంగి మోహన్ రావు, వి.ఆర్.ఓ ఉప్పడ రాజారెడ్డి, దక్కత నూకయ్య మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ లక్షాధికారి కావాలి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : గాంధీజీ కలలు కన్నా సచివాలయ వ్యవస్థ ద్వారా పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధితోపాటు ప్రతి ఒక్కరూ లక్షాధికారి కావాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మెళియాపుట్టి మండలంలో వసుంధర గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో మహాత్మాగాంధీ కలలుగన్న సచివాలయ వ్యవస్థని ఏర్పాటు చేసి పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలలో భాగస్వామ్యం చేయడంతో పాటు సౌకర్యాల కల్పన, సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ఇంకా క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్యనైనా ప్రభుత్వమే పరిష్కరించే దశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కుల, మత, వర్గ బేధాలు లేకుండా ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన దశగా ఆయన కుమారుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలియజేస్తూనే గతంలో పాదయాత్ర సమయంలో మెలియాపుట్టి మండలంలో తొమ్మిది రోజులపాటు పాదయాత్ర చేశారని ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేశారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి తద్వారా సేవలందించడంతో పాటు ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరిన్ని సేవాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటుగా ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, జడ్పిటిసి సభ్యులు జి. ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు యు. బాలరాజు, తహసిల్దార్ సరోజిని, ఎంపీడీవో చంద్రకుమారి, డిప్యూటీ తహసిల్దార్ శంకర్రావు, జైమిని రావు, ఎంపీటీసీ సలాన జనార్ధన్ రావు, సర్పంచులు సాములో, కస్తూరి మజ్జి, ప్రజా ప్రతినిధులు, ఏపీఎం లలిత, ఏపీవో రవి, వీఆర్వో, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంపాక్ట్ బ్లాక్‌లో గట్లపై కూరగాయల సాగు

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలం ప్రకృతి వ్యవసాయ విభాగం లో భాగంగా బుధవారం చేపేనపేట గ్రామంలో వరి సాగు చేసే పొలం గట్ల పై పలు రకాల కూరగాయల విత్తనాలను రైతులు చేత వేయించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నక్క చిరంజీవి మాట్లాడుతూ రైతులు ప్రధాన పంటగా వరి సాగు చేసే పొలం గట్లపై బెండ, బీర, చిక్కుడు, వంగ, టమాట, ఆనప,కాకర, పలు రకాలు విత్తనాలు వేసుకొని సాగు చేయడం వలన కుటుంబానికి అవసరమైన కూరగాయల లభ్యతతో పాటు కొంత అదనపు ఆదాయాన్ని కూడా రైతులకు వస్తుందన్నారు. అలాగే కంది మరియు బంతి గట్లపై వేసుకోవడం వలన వరి పంటకు పురుగులు మరియు తెగుళ్ళ భారీ నుండి రక్షణ కలుగుతుందని, ఈ విధంగా గ్రామంలో కాంపాక్ట్ బ్లాక్ లో పూర్తిగా వరి పంటలో రాజీలేని సూత్రాలను ఉండేలా చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తిరుపతి, లక్ష్మి పాల్గొన్నారు.

22న ఉద్దానం ఏరియాలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జూలై నెల 22వ తారీకు నాలుగో శనివారం ఉద్దానం ఏరియాలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు డీఎంహెచ్వో ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధి నిర్ధారణకు ఉచిత రక్త పరీక్షలు మరియు ఉచితంగా మందుల సరఫరా కార్యక్రమం ఉంటుందని, ఏపీ హైకోర్టు వారి ఆదేశాల మేరకు జరుగుతుందని, అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ జూలై నెల నాలుగో శనివారం అనగా 22వ తారీఖున ఉద్దానం ఏరియాలోని కవిటి మండలంలోని మాణిక్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కంచిలి మండలంలోని ఎమ్మెస్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో డిఎంహెచ్వో ఆఫీస్ వారి సహకారంతో మెడికల్ క్యాంపు మరియు న్యాయ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ కిడ్నీ వ్యాధి నిర్ధారణ కోసం రక్త పరీక్షలు ఉచితముగా నిర్వహించి సీరం క్రియాటిన్ లెవెల్ పరీక్ష చేసి అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా సరఫరా చేస్తారని, కావున ప్రజలందరూ ఈ అవకాశం వినియోగించుకొని ముందుగా రక్త పరీక్షలు చేయించుకుని వారి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిందిగా న్యాయమూర్తి కోరారు. ఏపీ హైకోర్టు వారి ఆదేశం మేరకు ఇంతవరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉద్దానం ఏరియాలో తొమ్మిది మెడికల్ క్యాంపులు నిర్వహించి దాదాపు 31 51 మందికి రక్త పరీక్షలు నిర్వహించామని, వారిలో కొత్తగా 263 మందికి కిడ్నీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణలో తేలిందని, కావున ప్రజలందరూ వారి ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం ముందుగానే రక్త పరీక్షలు చేయించుకొని తగు మందులు తీసుకోవడం ద్వారా కిడ్నీ వ్యాధి నివారించవచ్చని జిల్లా జడ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

రక్తదానంలో రోగులకు అండగా రోటరీక్లబ్

విశాలాంధ్ర - సోంపేట : అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగుల పరిస్థితి ఎంతో ఆందోళనకరంగా ఉంటుంది. పేద రోగుల పరిస్థితి మరింత దయనీయం అని చెప్పక తప్పదు. అటువంటి పేద, మధ్యతరగతి రోగులకు రక్తదానం విషయంలో సోంపేట రోటరీక్లబ్ అండగా నిలుస్తూ తమ సేవలను మరింతగా విస్తరిస్తోంది. నూతన అధ్యక్షునిగా దుద్ది శ్రీనివాస్ ఎన్నికైన అనంతరం రక్తదాన సేవలను మరింతగా విస్తరించి ఎంతో మంది రోగులకు ప్రాణం పోస్తున్నారు. తాజాగా బుధవారం మహాలక్ష్మి అనే రోగి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసరంగా చేరింది. శస్త్రచికిత్స చేసేందుకు వైద్యులు ఆమె ఓ పాజిటివ్ రక్తం కావాలని రోటరీ క్లబ్‌ను ఆశ్రయించడంతో అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు రోటరాక్స్ వైస్ ప్రెసిడెంట్ కర్రి మిన్నారావు వెంటనే స్పందించి తమ స్నేహితులైన జోగారావు, రమేష్‌ల ద్వారా రక్తాన్ని సేకరించి అందించారు. వారిద్దరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలా అత్యసవర పరిస్థితుల్లో రక్తం కావల్సిన ప్రతి ఒక్కరికి అండగాఉంటామని శ్రీనివాస్‌పేర్కొన్నారు.

మహిళలపై దాడులు తగ్గాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

టెక్కలి నియోజకవర్గ టీడీపీ మహిళ అధ్యక్షురాలు శైలజ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రోజురోజుకు మహిళలు పై దాడులు పెరిగిపోతున్నాయని, ఈ దాడులు తగ్గాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైన ఉందని టెక్కలి నియోజకవర్గ టిడిపి మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజసత్యన్నారాయణ అన్నారు. ఆమె బుధవారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో కోటబొమ్మాళి మండల మహిళ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పార్టీ అదేశాలమేరకు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడలు, హింసలకు సంబందించి గురువారం మండల కేంద్రాలలో తెలుగుమహిళ విభాగంలో మహిళల ఆత్మగౌరవం కాపాడాలని నిరసన ర్యాలీలు నిర్వహించటం జరుగుతుందని ఈ కార్యక్రమానికి టీడీపీ మహిళనాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరు కావాలని అమె కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ప్రత్యేక చట్టాలు తెచ్చి మహిళలు పై దాడి చేసిన వారికి కఠినంగా శిక్షించడం జరుగుతుందని అమె పేర్కొన్నారు. మహాశక్తి ద్వారా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, మట్ట సుందరమ్మ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వాన లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రమ్మ, శిమ్మ వరలక్ష్మి, సంతబొమ్మాళి మాజీ జడ్పీటీసీ బాడాన రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఎం, జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు, భూపతిరాజు రవీంద్ర రాజు, ప్రధాన కార్యదర్శి, మారెల్ల అప్పల నాయుడు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, కాకర్ల వెంకటరామిరెడ్డి ఉమ్మడిగా బుధవారం ప్రత్యేకంగా పుష్పగుచ్ఛ మందించి, కృతజ్ఞతలు తెలియ చేసింది. ఈ సందర్భంగా సిఎం క్యాంప్ కార్యాలయంలో వారు ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడుతూ విఆర్వోలకు సంబంధించి సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ జివో-154, సర్వీస్ రూల్స్ అమెండ్మెంట్ జివో-64, కారుణ్య నియామకాల జివో-658. గ్రేడ్-2నుండి గ్రేడ్-1 ప్రమోషన్ ఛానల్ జివో-166. జాబ్ ఛార్ట్‌కి సంబంధించి జివో-31లు జారీ చేసి రెవెన్యూ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అలాగే విఆర్వోలకు సంబంధించి సీనియర్ అసిస్టెంట్ పోస్టులలో ఖాళీగా వున్న పోస్టులు వన్‌టైం సెటిల్మెంట్‌గా విఆర్వోలతో భర్తీ చేయాలని కోరారు. అలాగే గతంలో వున్న రేషయోను 70 శాతంకి పెంచాలని కోరారు. ఈ సమస్యలపై సిఎం, సానుకూలంగా స్పందించారని మారెల్ల అప్పల నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జేఏసి చైర్మన్, వాసా దివాకర్ పాల్గొన్నారు.

ఉమెన్ చాంధీ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - అరసవల్లి : ఇందిరా విజ్ఞాన్ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, ఉమెన్ చాండీ అకాల మరణాన్ని చింతిస్తూ డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి తోపాటు కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సత్యవతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా ప్రవేశించి అతిపిన్నవయసులో ఎమ్మెల్యేగా ఎన్నికై అదే నియోజకవర్గం నుంచి 12 సార్లు ప్రాతినిధ్యం వహించిన అరుదైన ఘనత ఉమెన్ చాంది అన్నారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి మన్ననలను పొందిన గొప్ప రాజకీయ నాయకుడు అలాంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ అత్యున్నతమైన స్థానాలకు దిగిన అందరితో హుందాగా వ్యవహరించిన వ్యక్తి అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం సనపల అన్నాజీరావు, దేశెళ్ల గోవిందమల్లి బాబు, రెల్ల సురేష్, మంత్రి నరసింహమూర్తి, బస్వా షణ్ముఖరావు, లఖినేని నారాయణ, అంబటి దాలినాయుడు, బొత్స వెంకట రమణ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబిత సర్వేకు సహకరించండి : తహాశీల్దార్ ఈశ్వరమ్మ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : గ్రామాల్లో జరగనున్న ఓటరు జాబిత సర్వేకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు బిఎల్ఓలకు సహకరించాలని స్థానిక తహసీల్దార్ వాన ఈశ్వరమ్మ అన్నారు. అమె బుధవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఓటరు జాబితను ప్రజాప్రతినిధులకు అందించటం జరుగుతుందని, అవి పూర్తిగా పరిశీలించి అందులో తప్పులు ఉంటే తమకు తెలియజేస్తే అవి సరిచేయటం జరుగుతుందని అమె తెలిపారు. అలాగే కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకొనే వారు తమ గ్రామాల్లో ఉన్న బిఎల్‌ఓలకు తగిన ధృవపత్రాలు అందిస్తే వారు నమోదు చేస్తారని అమె వివరించారు. అలాగే బిఎల్‌వోలు గ్రామంలో సర్వే నిర్వహించి మృతిచెందన వారి ఓట్లును తొలగించటం జరుగుతుందని, అర్హత ఉన్న వారివి నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఓటరు జాబితాను రాజకీయ పార్టీ నాయకుల పరిశీలించిన తరువాత వాటిని ఫైనల్ చేయటం జరుగుతుందని అమె ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, పేడాడ వెంకటరావు, గడ్డవలస నాగభూషణరావు, టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరరావు, బోయిన రమేష్ పాల్గొన్నారు.

వీఆర్‌ఏయూలో ముగిసిన జాతీయ సదస్సు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుస్థిరాభివృద్ధి కోసం ఉన్నత విద్యలో వినూత్న బోధన పరిశోధన పద్ధతులపై రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. వివిధ వర్సిటీలు ఉన్నత విద్యాసంస్థల నుంచి వచ్చిన పరిశోధన పత్రాలను సాంకేతిక అంశాలను చర్చించడంతో పాటు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డికి అడ్డయ్య, టెక్నో హబ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు నికోడమస్ అబ్రహం సునీల్, సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎన్ సంతోష్ రంగనాథ్, డిసిఎంఎస్ విభాగాధిపతి డాక్టర్ కె అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.